క్లుప్తంగా

నేడు ప్రవేశ పరీక్షలు

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో అడ్మిషన్ల కోసం ఆదివారం ఆ స్కూల్‌లో ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఐతరాజు సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తగరతిలో ప్రవేశాలతో పాటు ఏడు నుంచి 10వ తరగతిలలో ఖాళీ ఉన్న సీట్లను కూడా భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆరవ తరగతిలో ప్రవేశానికి ఉదయం 10గంటల నుంచి 12 వరకు, 7వ తరగతి నుంచి 10 వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు హాల్‌టికెట్లతో పరీక్షకు హాజరు కావాలని సూచించారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

హుజూర్‌నగర్ : అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి బాబా షర్ఫుద్దీన్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శనివారం హుజూర్‌నగర్‌లో ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది మసూద్ అహ్మద్, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, సైదులు, సూర్యనారాయణ, స్థానికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



సూరేపల్లి రమేష్



నారాయణరెడ్డి

మునగాల : మండలంలోని గణపవరంలో కాంగ్రెస్ గ్రామ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపీటీసీ అమరబోయిన మట్టయ్యయాదవ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సూరేపల్లి రమేష్, ఉపాధ్యక్షుడిగా సారెడ్డి శ్రీనివాసరెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

నేరేడుచర్ల : మండల కేంద్రంలోని పోస్టాఫీసు రోడ్డులో గల మసీదులో శనివారం రాత్రి నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యడవల్లి సత్యనారాయణరెడ్డి, చల్లా ప్రభాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, బట్టు మధు, కోశాధికారి జిలకర వీరస్వామి, ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణ, రామకృష్ణ, వెంకన్న, విశ్వనాథం, రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

వల్లాపురంలో..

నడిగూడెం : మండల పరిధిలోని వల్లాపురంలో సామాజిక కార్యకర్త షేక్.ఉద్దండు ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు, ముస్లింలు పాల్గొన్నారు.

చెన్నారిగూడెంలో వైద్య శిబిరం



చెన్నారిగూడెంలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

చిలుకూరు : మండలంలోని చెన్నారిగూడెంలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెల్త్ క్యాంపును గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాగా ఈ క్యాంపులో 32 మంది గ్రామస్తుల వద్ద నుంచి తెమడ శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపించారు. కార్యక్రమంలో సర్పంచ్ కమతం కొండలు, సీహెచ్ఓ వినోద్, టీబీ సూపర్‌వైజర్ రాములు, ల్యాబ్ టెక్నీషియన్ వినోద్, విజయకుమారి, వెన్నల, రామలక్ష్మి, భాగ్యలక్ష్మి, కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సామూహిక ప్రార్థనకు ఏర్పాట్లు

హుజూర్‌నగర్ : రంజాన్ పండుగ నాడు ముస్లింల సామూహిక ప్రార్థన కోసం పట్టణంలోని ఈద్గాను పరిశుభ్రం చేసే పనులను శనివారం మున్సిపల్ సిబ్బంది చేపట్టారు. ఈ సందర్భంగా ఈద్గాలో కంపచెట్లు, చెత్తచెదారంను తొలగిస్తున్నారు. ఖబరస్థాన్, ఈద్గా చైర్మన్ నసీర్ అహ్మద్, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నీరు నిలిచింది.. పుడమి తడిసింది

- రెడ్లకుంట వద్ద పాలేరు వాగుపై రూ.3.32 కోట్లతో చెక్ డ్యాం నిర్మాణం
- వాగులో పెరిగిన నీటి నిల్వ సామర్థ్యం
- బావులు, బోర్లలో పుష్కలంగా నీరు
- 800 ఎకరాలకు తీరిన సాగు నీటి సమస్య



రెడ్లకుంట వద్ద పాలేరు వాగుపై నిర్మించిన చెక్ డ్యాం

కోదాడరూరల్ : మండల పరిధిలోని రెడ్లకుంట వద్ద పాలేరు వాగుపై చెక్ డ్యాం నిర్మాణంతో నీటి నిల్వ సామర్థ్యం భారీగా పెరిగింది. దీంతో వాగులో వేసవిలో కూడా నీరు ఉండటంతో రైతులకు సాగు నీటి తిప్పలు తప్పాయి. ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ అలుగు నీటితో ప్రారంభమయ్యే ఈ వాగు పలు చిన్న వాగులతో కలిసి నియోజకవర్గంలోని అనంతగిరి, కోదాడ మండలాల మీదుగా ప్రవహిస్తూ రెడ్లకుంట శివారుగా వెళ్లి కృష్ణా నదిలో కలుస్తుంది. అయితే వాగుపై ఎక్కడా కూడా చెక్ డ్యాంలు లేకపోవడంతో ప్రతి సంవత్సరం వేల క్యూసెక్కుల నీరు వృథాగా కిందకు వెళ్తోంది. కాగా ఈ వాగులో నీరు వృథా కాకుండా ఉండేందుకు ప్రభుత్వం నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో చెక్ డ్యాంలు నిర్మించతలపెట్టింది. దీంట్లో భాగంగా మండలంలో శివారు గ్రామమైన రెడ్లకుంట వద్ద 800 ఎకరాలకు నీరందించే లక్ష్యంతో చెక్ డ్యాం నిర్మించేందుకు ప్రభుత్వం రూ.3.32కోట్ల నిధులు మంజూరు చేసింది. గత సంవత్సరం ప్రారంభించిన ఆ పనులు ప్రస్తుతం పూర్తికావడంతో త్వరలో ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది.

పెరిగిన నీటి నిల్వ సామర్థ్యం..

రెడ్లకుంట వద్ద ఏపీలోని జగ్గయ్యపేట మండలం బలుసుపాడు సరిహద్దును కలుపుతూ ఈ చెక్ డ్యాం నిర్మించారు. దీంతో వాగులో నీటి నిల్వ సామర్థ్యం భారీగా పెరిగింది. వాగును ఆనుకొని ఉన్న రెడ్లకుంటతో పాటు ఎగువన ఉన్న నల్లబండగూడెం, అటు ఏపీలోని బలుసుపాడు, తక్కెళ్లపాడు వరకు దాదాపుగా రెండు కిలోమీటర్ల మేర నీటి నిల్వ పెరిగింది. దీంతో వాగుపై మోటార్ల సహాయంతో వ్యవసాయం చేసే రైతులకు నీటి సమస్య తప్పింది. ఇక పరిసర ప్రాంతంలోని వ్యవసాయ బావులు, బోర్లతో పాటు గ్రామాల్లో కూడా భూగర్భ జలాలు పెరిగాయని ఆయా గ్రామాల రైతులు అంటున్నారు.

800 ఎకరాలకు సాగు నీరు..

పాలేరు వాగుపై చెక్ డ్యాం నిర్మాణంతో వాగుపై ప్రత్యక్షంగా మోటార్లు ఏర్పాటు చేసుకున్న రైతులతో పాటు పక్కనే ఉన్న బావులు, బోర్ల సహాయంతో సాగు చేస్తున్న దాదాపుగా 800 ఎకరాలకు నీరు అందుతుంది. గతంలో వేసవి కాలం వచ్చిందంటే వాగులో నీరు ఉండేది కాదని ఎగువన ఉన్న మోటార్లకే నీరు సరిపోయేదని చెక్ డ్యాం నిర్మాణంతో ఆ సమస్య తప్పినట్టేనని రైతులు అంటున్నారు. ఈ చెక్ డ్యాం వద్ద ఉన్న లిఫ్ట్ మరమ్మతులకు గురైందని దానిని బాగు చేస్తే మరో మూడు వందల ఎకరాలకు అదనంగా నీరు అందుతుందని రైతులు చెబుతున్నారు.

సమృద్ధిగా నీరు అందుతోంది



మా గ్రామం వద్ద చెక్ డ్యాం నిర్మించడంతో వాగులో నీరు ఎక్కువగా నిల్వ ఉంటుంది. గతంలో వేసవి కాలం వచ్చిందంటే పంటలకు నీటి కోసం ఇబ్బంది పడేవాళ్లం. డ్యాం నిర్మాణంతో నాకున్న 10 ఎకరాలకు నీరు సమృద్ధిగా అందుతోంది. దీంతో సాగునీటి సమస్య తీరింది.

– మల్లెల నిరంజన్‌రావు, రెడ్లకుంట, రైతు

నీరు వృథా కావద్దనే..



పాలేరు వాగు నుంచి నీరు వృథాగా కిందకు వెళ్లొద్దనే గ్రామం వద్ద చెక్‌డ్యాం నిర్మించేందుకు అనేక సంవత్సరాలుగా పోరాటం చేశాం. ఎమ్మెల్యే సహకారంతో నిధులు మంజూరు కావడంతో చెక్ డ్యాం నిర్మాణం పూర్తయింది. దీంతో నీటి సమస్య తీరింది. త్వరలో ప్రారంభిస్తాం.

– సాధినేని లీలా అప్పారావు, సర్పంచ్, రెడ్లకుంట

పట్టణంలో తిష్టవేసిన సమస్యలు



ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీ పరిధిలో సమస్యలు తిష్ట వేశాయని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, సీనియర్ నాయకుడు ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పట్టణంలో ఇంటింటికి సీపీఐ ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత బస్టాండ్‌లో నిలువనీడ లేదని, ప్రధాన రహదారి గుంతలమయంగా తయారైందని దీంతో వాహనదారులు, స్థానికులు ఎన్నో ఇక్కట్లకు గురవుతున్నారని చెప్పారు. పలు వార్డులలో తాగునీరు అందక పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మిషన్ భగీరథ కుళాయిలు అలంకారప్రాయంగా మారాయని విమర్శించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాలకూరి బాబు, కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, నాయకులు గుండు వెంకటేశ్వర్లు, వై.రమేష్, కొప్పోజు సూర్యనారాయణ, జడ వెంకన్న, ఎస్.కృష్ణ, పి.వాసుదేవరావు, గుండా రమేష్, జక్కుల శ్రీనివాస్, ఎస్.పద్మ, కె.సత్యవతి, గోపనబోయిన వెంకటేశ్వర్లు, సుశీల, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

రామారావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



రామారావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న బెల్లంకొండ వెంకటేశ్వర్లు

చిలుకూరు : ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి పడి మృతి చెందిన చిలుకూరుకు చెందిన వల్లపుదాసు రామారావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం మృతుడి కుటుంబాన్ని ఆయన పరామర్శించి మాట్లాడారు. రామారావు కుటుంబాన్ని కల్లు గీత సంఘం నుంచి ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షురాలు కొండా అన్నపూర్ణ, మండల అధ్యక్షుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నాయకులు వట్టికూటి నాగయ్య, నాగయ్య, సైదులు, శేషయ్య, వీరబాబు, కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి



చికిత్స పొందుతున్న వారికి పండ్లు అందజేస్తున్న యరగాని నాగన్న

హుజూర్‌నగర్ : బిహార్ రాష్ట్రం నుంచి పొట్ట చేత పట్టుకొని వలస వచ్చి హుజూర్‌నగర్‌లో మృతి చెందిన కూలీ కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న కోరారు. శనివారం స్థానిక లింగగిరి రోడ్డులో లారీ ఢీకొట్టిన ఘటనలో గాయపడిన వారిని హాస్పిటల్‌లో పరామర్శించి వారికి అల్పాహారం, పండ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గాయపడిన ఒక్కొక్కరికి రూ.2 లక్షలు అందించాలని కోరారు. ఐఎన్‌టీయూసీ నాయకులు బెల్లంకొండ గురవయ్య, చింతకాయల రాము, జక్కుల మల్లయ్య, లచ్చిరెడ్డి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

జడ శ్రీనివాస్ పరామర్శ..

అదేవిధంగా హాస్పిటల్‌లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ పరామర్శించారు. కార్యక్రమంలో మేస్త్రి చల్లా లక్ష్మీనారాయణ, ఆర్.వీరబాబు, నాగయ్య, కె.వీరబాబు, సైదులు, పంకజ్‌లాల్, సంజయ్, సిరాజ్, కరీం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న చిన్నారులు

మునగాల : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం– 4లో శనివారం ప్రీ స్కూల్ చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారులు ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో టీచర్ గన్నవరపు సంధ్యారాణి, ఆయా షేక్ రేష్మా, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోదాడలో వేడెక్కిన రాజకీయం!

- నేడు బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం
- ఎంపీటీసీపై దాడికి నిరసనగా దీక్ష చేయబోతున్న ఎంపీ ఉత్తమ్

కోదాడ : కోదాడ నియోజకవర్గ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఆదివారం కోదాడలో 20 వేల మందితో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడానికి బీఆర్‌ఎస్ పార్టీ ఒక పక్క ముమ్మర ఏర్పాట్లు చేసుకుంటుండగా, మునగాల మండలం తిమ్మారెడ్డిగూడెంకు చెందిన ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డిపై మునగాల ఎస్‌ఐ దాడి చేసి గాయపరచడాన్ని నిరసిస్తూ కోదాడలోని రంగా థియేటర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మావతి నిరసన దీక్ష చేస్తామని ప్రకటించడంతో రాజకీయ వాతావరణం ఉద్రిక్తంగా మారింది. అయితే ఉదయం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో జరిగే ఆత్మీయ సమ్మేళన ర్యాలీ రంగా థియేటర్ మీదుగా ఉంటుంది. దీంతో రెండు పార్టీల కార్యకర్తలు, నాయకులు ఎదురుపడే అవకాశం ఉందని దీంతో ఉద్రిక్తత ఏర్పడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.


ఎంపీటీసీకి పరామర్శ



ఎంపీటీసీని పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మునగాల : మండలంలోని తిమ్మారెడ్డిగూడెంలో శుక్రవారం రాత్రి అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో కొక్కిరేణి కాంగ్రెస్ ఎంపీటీసీ ఎర్రం శ్రీనివాసరెడ్డిపై మునగాల ఎస్‌ఐ లోకేష్ చేయి చేసుకోవడంతో గాయపడగా శనివారం పలువురు కాంగ్రెస్ మండల నాయకులు ఆయన నివాసంలో పరామర్శించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఉప్పుల జానకిరెడ్డి, బచ్చు అశోక్, కాలే సామియేలు, వేనేపల్లి వీరబాబు, కాసర్ల బోస్ తదితరులు ఉన్నారు.

ఎన్నికల వాగ్దానాలు మరిచిన కేంద్రం



గానుగుబండలో రైతు సంఘం జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

గరిడేపల్లి : ప్రభుత్వం తక్షణమే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భవించి 88 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం మండలంలోని గారుగబండ గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆ పార్టీ సీనియర్ నేత కడియాల అప్పయ్య జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సూచనల మేరకు పంటలకు అయ్యే ఖర్చు కలిపి మద్దతు ధరలను నిర్ణయించి అమలు చేయాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 2014, 1019 ఎన్నికల్లో డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సూచనలు అమలు చేస్తామని ఎన్నికల్లో వాగ్దానాలు చేసి మరిచిందని అన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పోకల ఆంజనేయులు, పంగ సైదులు, మచ్చ వీరస్వామి, ముండ్ల కోటయ్య, పంగ యాదయ్య, బొమ్మనబోయిన సోమయ్య, పంగ ఎదయ్య తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న శ్రీలతారెడ్డి

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకు చెందిన ఘంటా అంజమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆమె వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, నాయకులు మార్కొండేయ, సైదులు, ఖైరూన్, నాగయ్య, ఉదయ్, భిక్షం, సైదా, శ్రీకాంత్, వెంకన్న తదితరులు ఉన్నారు.

మజ్జిగ పంపిణీ



అనంతగిరి : చనుపల్లిలో మజ్జిగ పంపిణీని ప్రారంభిస్తున్న ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు

అనంతగిరి : అయ్యప్ప జయంతి సందర్భంగా అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో శనివారం అనంతగిరి, అమీనాబాద్, మొగలాయికోట గ్రామాలలో శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ సమితి జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి సత్యనారాయణ, అయ్యప్ప ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.వీరయ్య, మహాలక్ష్మయ్య, జగిని ప్రసాద్, యరసాని మన్మధకుమార్, కోటేశ్వరరావు, గురవయ్య, వీరబాబు, ప్రభాకర్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : అయ్యప్పస్వామి జయంతి సందర్భంగా అఖిల భారత అయ్యప్ప దీక్షా సమితి ఆధ్వర్యంలో శనివారం నేరేడుచర్లలోని ప్రధాన కూడళ్లలో మజ్జిగ పంపిణీని గురుస్వాములు చిన్నపల్లి శ్రీనివాస్, ఐలా శ్రీనులు ప్రారంభించారు. కార్యక్రమంలో మజ్జిగ దాతలు పాల శ్రీను, గురువయ్య, స్వాములు సురేష్‌రెడ్డి, అచిత్‌రెడ్డి, నర్సింహస్వామి, కృష్ణయ్య, సత్యనారాయణరెడ్డి, సైదులు, శ్రీకాంత్, రాము, సతీష్ తదితరులున్నారు.

అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



తొగర్రాయిలో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కోదాడరూరల్ : యువత అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని తొగర్రాయిలో అంబేడ్కర్ 132వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు రాష్ట్రాల కబడ్డీ పోటీలను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అంబేడ్కర్ ఈ దేశంలో జన్మించడం భారత జాతి చేసుకున్న అదృష్టమన్నారు. ఆయన రచించిన రాజ్యాంగంతో దేశంలో సమూల మార్పులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వాలు, పాలకులు మారిన బడుగు బలహీన వర్గాల హక్కులకు ఢోకా లేకుండా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. అదేవిధంగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో పదవులు వస్తున్నాయంటే అది రాజ్యాంగంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. క్రీడా పోటీలను ప్రశాంత వాతవరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, అమరబోయిన శ్రీనివాస్‌యాదవ్, కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము, ఉపేందర్, రామారావు, నాగేంద్రబాబు, రవికుమార్, వెంకట్ తదితరులు ఉన్నారు.

రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం



మోతె : సిరికొండలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ వెంకటరెడ్డి



కోదాడరూరల్ : గుడిబండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కవిత

మోతె : బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వారికి ఆర్థికభరోసా కల్పిస్తుందని సిరికొండ పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి, సర్వారం సొసైటీ చైర్మన్ ముప్పాని శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ ముప్పాని ఆశా అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు ఉర్లుగొండ, సిరికొండ, రావిపహాడ్, నామవరం, మోతె, హుస్సేన్‌బాద్‌తో పాటు పలు గ్రామాల్లో ప్రాథమిక సహకార సంఘాలు, ఐకేపీల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజ ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. క్వింటాకు రూ.2060, బి గ్రేడ్ ధాన్యం క్వింటా రూ.2040లకు కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, ఏపీఎం వెంకన్న, వైస్ చైర్మన్ పల్సు మల్సూర్, సీఈఓలు దోసపాటి ఉపేందర్, అనంతరెడ్డి, సర్పంచ్‌లు మామిడి అనిత వెంకటేశ్వర్లు, నూకల సావిత్రమ్మ, ఎంపీటీసీలు పోటు వెంటేశ్వరరావు, మేకల ఉపేంద్రశ్రీను, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు, నూకల శ్రీనివాసరెడ్డి, మద్ది మధుసుదన్‌రెడ్డి, ఏలూరి వెంకటేశ్వరరావు, కారింగుల శ్రీను, బాబునాయక్, గురుకృష్ణ, శ్యామలేటి కోటేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

కోదాడరూరల్ : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. శనివారం కోదాడ పీఏసీఎస్ పరిధిలోని గుడిబండలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో సంఘం చైర్మన్ ఆవుల రామారావు, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, డైరెక్టర్లు ఓ.శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్‌రావు, సీఈఓ మంద వెంకటేశ్వర్లు, రైతులు ఉన్నారు.

28 నుంచి జూనియర్ కార్యదర్శుల సమ్మె



మునగాలలో ఎంపీడీఓకు సమ్మె నోటీస్ అందజేస్తున్న జూనియర్ కార్యదర్శులు



పాలకవీడులో ఎంపీడీఓకు నోటీస్ అందజేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



నడిగూడెంలో ఎంపీఓ లింగారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు

మునగాల : తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఈనెల 28 నుంచి సమ్మె చేయనున్నట్లు తెలిపారు. ఈమేరకు శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు, ఎంపీపీ ఎలక బిందుకు పంచాయతీ కార్యదర్శులు సమ్మె నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అబ్బగాని సతీష్, దేవిరెడ్డి వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక

మునగాల : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీ జూనియర్ కార్యదర్శుల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అబ్బగాని సతీష్ (తాడువాయి), ఉపాధ్యక్షులుగా మోదాల రజిత(నారాయణగూడెం), జొన్నలగడ్డ సుధాకర్ (విజయరాఘవపురం), ప్రధాన కార్యదర్శిగా దేవిరెడ్డి వీరారెడ్డి(గణపవరం), కోశాధికారిగా జె.అనిత (కృష్ణానగర్), కార్యవర్గసభ్యులుగా ఎస్.నాగరాజు, ఎం.కవిత, బి.అజయ్, గౌరవ సలహాదారుడిగా జి.వెంకటేశ్వర్లు (బరాఖత్‌గూడెం)ను ఎన్నుకున్నారు.

రెగ్యులరైజ్ చేస్తూ జీఓ విడుదల చేయాలి

పాలకవీడు : తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడంపై ప్రభుత్వ అలసత్వాన్ని ఖండిస్తూ టీపీఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 28న నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. ఈమేరకు శనివారం సమ్మె నోటీసులకు ఎంపీడీఓ వెంకటాచారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన నాలుగు సంవత్సరాల గడువు పూర్తైనందున తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తూ జీఓ విడుదల చేయాలని కోరారు. క్యార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రెగ్యులర్ చేయాలని వినతి

నడిగూడెం : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని శనివారం పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ ఎర్ర లింగారెడ్డికి వినతిపత్రం అందజేశారు. తమకిచ్చిన ప్రొబిషినరి పిరియడ్ పూర్తయిందని కావున రెగ్యులర్ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

ఎంపీడీఓకు సమ్మె నోటీస్ అందజేత

చిలుకూరు : గ్రామ కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తయినందున తమను రెగ్యులర్ చేయాలని జూనియర్ కార్యదర్శులు కోరారు. శనివారం నాల్గొవ రోజు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఈదయ్యకు సమ్మె నోటీస్ అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



కోనాయిగూడెంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

గరిడేపల్లి : గర్భిణులు, బాలింతలు, పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని సర్పంచ్ లగిశెట్టి నాగజ్యోతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్.నాగమణి అన్నారు. శనివారం మండలంలోని కోనాయిగూడెంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సీమంతాల మహోత్సవంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పోషణ్ అభియాన్ హుజూర్‌నగర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ యానాల రాజేష్, అంగన్‌వాడీ టీచరు గురువమ్మ, ప్రముఖులు పాల్గొన్నారు.

పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలి



అంగన్‌వాడీ కేంద్రం -4లో వీడ్కోలు సమావేశం

చిలుకూరు : పిల్లలను క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఆర్.సునీత కోరారు. శనివారం చిలుకూరులోని అంగన్‌వాడీ –4లో చదువు పూర్తయిన పిల్లలకు ఇచ్చిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో టీచర్ సిరికొండ కవిత, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న వనిత క్లబ్ సభ్యులు

హుజూర్‌నగర్ : పట్టణంలో వనిత క్లబ్ లెజెండ్ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద శనివారం వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి రంగప్రకాష్‌ల పెళ్లి రోజు సందర్భంగా 8 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఓరుగంటి నాగేశ్వరరావు బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ కాసం సుభాషిణి, ట్రెజరర్ ఎస్. స్రవంతి, కాసం పురుషోత్తం, చిల్లంచర్ల గీత ఆనంద్, ఉప్పల రామనరేష్ పాల్గొన్నారు.